# కంచెన్

**భమిడిపాటి జగన్నాథ రావు**

రోడ్డు కిరువైపులా అర్థంలేని గడ్డి పూలు, పసుపుపచ్చని గడ్డి పూలు. ఏ ప్రక్క చూసినా ఎత్తు పల్లాలతో పెద్ద కొండలు, దూరానికి నున్నగా కనిపించే రాతి బండలు. ముందర నల్లని తివాసీ పరిచినట్టుగా తారు రోడ్డు. ఎండకు పదునెక్కి మెరుస్తూన్న తళతళలాడే రోడ్డు ఆ రోడ్డుని నలభైమైళ్ళ వేగంతో దాటే 'జీప్' ప్రక్కన సిగరెట్ కాలుస్తూ, యోగ ముద్రలో వున్న మౌనిలా శంకరం. ఉన్నట్టుండి అతని పెదాల చాటున మెరిసి మాయమైన చిరునవ్వు. రోడ్డుకు ప్రక్కగా చెట్టు నీడను ఊసులాడుకుంటూన్న 'ఎంకి, నాయుడు బావ'లు. సరసమాడుతూన్న నాయుడుబావని గోముగా చూస్తున్న ఎంకి. డ్రైవరు రాజు కళ్ళలో చిలిపితనం. అంతలో బ్రహ్మజెముడు డొంకలో మెరుస్తూన్న అరచేయంత పెద్ద పువ్వు. జీప్ ఆపుజేసి, ఆ పువ్వు కోసుకోవాలని నా ఆరాటం నా కోరిక తెలిస్తే శంకరం నవ్వుతాడేమోనని సంశయం

ఆ కోరిక మనసులోంచి చెరిపేసి చుట్టూ చూశాను అన్ని వైపులా కొండలు. ఆ కొండలు దగ్గరవుతూన్నట్టు, అవి అన్ని వైపులనుండీ ముట్టడిస్తున్నట్టు అనుభూతి. అవి నన్ను బిగించివేస్తున్నట్టుగా ఆధారం లేని నా ఆలోచన.

. ఈ ఆలోచనలూ, ఆరాటాలూ నన్ను వదలవు. నా అర్థంలేని కోరికలు నన్ను వెంటాడుతాయి. నిలవనివ్వవు. ఏదికావాలో తెలీని అసంతృప్తి. మేలుకునే సుషుప్తి. మనసులో మూర్ఛ.

శంకరం నవ్వగలడు. డ్రైవరు రాజుకళ్ళల్లో చిలిపితనం తొణికిసలాడుతుంది. నాయుడుబావ, ఎంకీ లోకాన్ని మరిచి ఊసులాడుకో గలరు. గడ్డిపూలు కూడా పచ్చగా మెరిసి, ఆహ్లాదాన్ని కలిగిస్తాయి. బ్రహ్మజెముడు డొంకకూడా పచ్చని, పెద్దపూవులను సృష్టించి హాసిస్తోంది

నాలోనే ఈ చీకటి, ఈ వ్యథ, ఈ అసంతృప్తి

వెంటనే ఏదైనా చేసి ఈ అసంతృప్తినీ, నిస్సహాయతనూ తొలగగొట్టాలి.

జీప్ అపు జేయించాను. ఆశ్చర్యపోతూ రాజు వెనకసీట్లోకి చేరేడు. స్టీరింగ్ ముందు కూర్చుని, ఒక్కమాటుగా స్టార్టు చేసి, వేగంగా, అతివేగంగా నడిపేను. రాజు ముందుకు తూలి అపుకొన్నాడు. శంకరం నాకేసి ఆశ్చర్యంగా చూస్తున్నాడు.

అరవై మైళ్ళ వేగంతో ఇంటికి తీసుకొచ్చాను.

నుదుటిమీద చెమట తుడుచుకుంటూ, సోఫాలోకి ఒరిగాను.

ఆ వేగం, ఆ సంచలనం నాకేమీ సంతృప్తిని కలిగించలేదు.

శంకరం నా 'మూడ్' కనిపెట్టినట్టున్నాడు. 'లైట్' విప్పుకుంటూ "రాత్రి 'షికార్' వెళ్దాం. ఏర్పాటు చేయమని రెడ్డికి కబురు పంపుతాను" అన్నాడు.

"వద్దురా. నాకు ఇంటికి వెళ్ళిపోవాలని ఉంది. సాయంత్రం బయలుదేరుతాను."

ఓక్షణం ఆగి "ప్రయత్నంమీదనైనా మనసు మార్చుకోవాలన్నయ్యా. ఎన్నాళ్ళని ఆ స్మృతులతో బాధపడతావ్ ? ! శకుంతల వదిన నిన్నింత ఒంటరివాణ్ణి చేసేసి, అలా వెళ్ళిపోవడం చాలా దురదృష్టం" అన్నాడు శంకరం.

శంకరంకేసి చూశాను. వాడి తల దించుకొని ప్రక్క గదిలో వెళ్ళిపోయాడు. వాడు మా పి తండ్రి గారబ్బాయి. నాకంటే చిన్నవాడు. నన్ను గురించి అంతా అర్థమయినట్టు మాట్లాడుతున్నాడు.

శకుంతల హఠాన్మరణం నాలో ఈ 'వాయిడ్' సృష్టించిందని వాడి నమ్మకం. మా బంధువులందరి నమ్మకంకూడా అదే. కాని అది నిజంకాదని నాకు తెలుసు. అయినా ఆ విషయం ఈనాడు అందరికీ నేనెందుకు పైకి చెప్పాలి?

శకుంతలకూ, నాకూ మధ్య చాలా అగాధం వచ్చేసింది. కావాలని ప్రయత్నపూర్వకంగా ఎవ్వరూ సృష్టించక పోయినా, ఆ అగాధం పూడ్చలేమని ఇద్దరికీ తెలిసిపోయింది.

రానురాను ఆమె నాకు అందమైన శిల్పంలా కనిపించేది. ఆర్ద్రత లేదు, అలరింపు లేదు. ఆమెను ముట్టుకుంటే పాలరాతి శిల్పాన్ని తాకినట్టుగా, ఆమె నాకు చల్లగా, అతి చల్లగా తగిలేది.

నవ్వితే, చిరుగంటను మోగించినట్టుగా కాదు–కంచు ప్రతిమ అతి బింకంగా నోరుతెరచి, అంతలో సన్నగా చైతన్యంలేని నవ్వు నవ్వినట్టుండేది.

కాని, ఆమె నా భార్య కాని రోజుల్లో ఆమెకోసం నేను విలవిలలాడేను. ఆమె మా మేనమామ



రెండవ కూతురు మేనమామ పెద్ద కూతురు సరళను, నా కిద్దాకని మామయ్యకూ, చేసుకోవాలని మా వాళ్ళకూ బాగా వుండేది. అప్పటికి కాలేజీలో చదివే మామయ్య పెద్ద కూతురు నన్ను చూసినప్పుడల్లా సిగ్గు పడేది. కాఫీ అందించి ఇంట్లోకి పారిపోయేది సరళ చూపే ఆ సిగ్గు నాకు వెగటుగా వుండేది.

కాని ఎత్తుపీటపై కూచున్న దేవిలా నిండుగా, తొణకుండా వుండే శకుంతల నన్ను నిలవనిచ్చేది కాదు.

నేను శకుంతలనే చేసుకుంటానని పట్టుపట్టినప్పుడు మా ఇళ్ళల్లో రేగిన అలజడి మూడేళ్ళదాకా సర్దుకోలేదు. ఈలోపుగా సరళ పెళ్ళి చేసుకోనని చెప్పేసి, మెడిసిన్‌లో చేరింది. నేను మా నాన్న వ్యాపారంలో స్థిరపడిపోయాను.

నాలుగేళ్ళకు నా కోరిక నెరవేరింది. శకుంతల నాదైంది.

నాదైన శకుంతల నా కాళ్ళకే కాకుండా, ఆలోచనలకు కూడా బంధమైపోయింది. ఎత్తైన ఆకా

శంలో విహంగంలా విహరించే నా ఊహాలను ఆమె తనచుట్టూ మలుచుకోవాలని సూచించి, పట్టుపట్టే సరికి మామధ్య మొదలైన చీలిక, ఒక సంవత్సరంలోనే వారధి కట్టలేని అగాధమైంది. మా చేతుల్లోంచి సుఖ జీవితానికి ముఖ్యమైనదేదో జారి పోయింది ఎప్పుడు జారిపోయిందో, తెలీకపోయినా, ఆ యథార్థం ఇద్దరికీ స్పష్టంగా మూడేళ్ళల్లోనే తెలిసిపోయి స్థిరపడిపోయింది.

అసలు నావల్ల ఆమె ఎండిపోయిందేమో? ఏమో! నేనా ప్రశ్నకు సరియైన జవాబు ఏనాడూ చెప్ప లేను.

ఆమె మరణం నాకు అసంతుష్టికి కారణం కాకపోయినా, ఆమె మరణం నన్ను విచలితుణ్ణి చేసింది. ఆమె మరణం గొప్ప "షాక్" నాకు. ఆ షాక్ నుండి తేరుకున్నాక చనిపోయిననాటి శకుంతలని చూసి నేను నిలువెల్లా చలించి పోయాను. నిద్రలో ఉన్నంత ప్రశాంతంగా వుంది ఆమె. ఆ అమితమైన ప్రశాంతి నాలో పణుకులాటిది కలిగించింది. నాకు ఆధారం లేని ఓ అనుమానం. నిద్ర మాత్రలు రోజూ కంటే అధికంగా రాత్రి ఆమె ఎక్కువ వేసుకొందని నా మనసు నమ్మిన సత్యం.

మా బంధువుల దృష్టిలో మాది ఆదర్శ దాంపత్యం. శకుంతల హఠాత్ మరణం మా వాళ్ళందర్నీ నిశ్చేష్టులను చేసింది. ఆ షాక్ నుండి తేరుకోలేక నేను ఇలా అయిపోయానని వాళ్ళ ఊహ.

...శకుంతల ఏనాటికీ తల్లి కాలేదని డాక్టరు చెప్పిన రోజున ఆ విషయాన్ని ఆమె అతి మౌనంగా వింది. తనకి పట్టనట్టుగానే వుంది — కాగితాన కనబడే ఎర్రటి, వాసనలేని పువ్వును చూస్తూ కాని ఆ కఠోర సత్యం ఆమెలో బడబానలాన్ని సృష్టించి ఆమెను దహించివేసింది.

దానికితోడు ఆమెను నేను అంటిపెట్టుకు వుండాలన్న విషయంలో ఆమెకు చాలా పట్టుదల.

తనకు అందం వుంది అలంకరణ చేతనవును లాలించి, మెప్పించ గలదు. తల్లి కాలేనంత మాత్రాన తను స్త్రీ కాకపోదు.

ఆమె అవిధంగా ఆలోచించేది. "ఆ" కారణంగా నేను మరీ దూరంగా వెళ్ళిపోతున్నానని ఆమె అభిప్రాయపడింది. అది నిజం కాదనీ, ఆమె నాకు ఆరాధ్యఅనీ చెప్పినా, ఆమె ఏనాడూ నమ్మలేదు.

చిన్ననాటినుండీ మక్కువ పెంచుకొని, పోషించుకుంటూ వచ్చిన ఇష్టాల్ని నేను ఆమెకోసం వదులుకోలేక పోయాను

చిన్నతనంలోనే "స్పోర్ట్స్" అంటే ఏర్పడిన మక్కువ, వివిధ క్రీడా రంగాలలోని ప్రపంచ ప్రము

ఖుల పేరు చెప్పుకుంటూ, వల్లిస్తూ తిరగడం, ఆ సరదా, యౌవన ప్రాదుర్భావంలో నాటుకుని, ఈ నాటికీనాలో నిల్చి, నన్ను నిలవవ్వని సౌందర్యారాధన, సాహిత్యం అవలోడనం చేస్తూ మిత్రులతో ఆ ఆనందం పంచుకుంటూంటే కలిగే తృప్తీ, కొత్త ప్రదేశాలు చూస్తూ, ప్రకృతి వింత అందాలు అనుభవిస్తూ, ఆ ప్రకృతే నా కోసం సృష్టింప ఒడినట్టు ఆనందించడం ఇవన్నీ ఒక్క శకుంతల కోసం ఎలా వదులుకోగలను ?

వదులుకోలేనని చెప్పేను ఆ మాటవిని ఆమె ప్రాన డిపోయింది తరువాత ఆమె పోయింది

ఆమె పోయిన ఈ మూడేళ్ళ నుండీ నేను అతివెర్రిగా తిరిగాను

ఆమె నాకు బంధ మనుకున్నాను బంధం తొలిగినా, విశృంఖలత్వంలో నాకు కావలసినది దొరకనూలేదూ, తెలియనూలేదు అశాంతి పెరిగిందే కాని తగ్గలేదు

వారం రోజులై శంకరం దగ్గరకు వచ్చాను నాగరికతకు దూరంగా కొండలూ, అడవుల మధ్య వుంటున్నాడు వాడు, ఉద్యోగరీత్యా నేనన్నా అభిమానం, సానుభూతీ వున్న వాడు. నా దిగులు పోగొట్టడం కోసం, లంబాడీల డాన్స్ ఏర్పాటు చేశాడు రెండు రాత్రిళ్ళు షికార్‌కి వెళ్ళాము స్వర్గద్వారాల సన్నిధికి తీసుకుపోతాయని భ్రమించి, నమ్మేఘూలైన ద్రవాల్ని నాకోరికపై రోజూ ఏర్పాటు చేశాడు

ఇవన్నీ నా దిగులునీ, అశాంతినీ, ఒంటరితనాన్నీ పెంచాయేకాని, తగ్గించలేదు నా ఈ అసంతృప్తికి ఎవరైనా కారణం చెప్పి సరిదిద్దితే బావుండును

ఆ సాయంత్రం ఇంటికి బయలుదేరేను మళ్ళా ఒంటరి నం ఒంటరిగా వుంటే నలుగురుమధ్యా ఉండాలని తపన చుట్టూ నలుగురూ వుంటే వాళ్లనందర్నీ చూస్తే విసుగు దీనికేదీ విరుగుడు ?

మర్రోజు ప్రొద్దుట రైల్లో రంగయ్య కనిపించేడు యూనివర్సిటీలో సహాధ్యాయి తొమ్మిదేళ్ళ తర్వాత కలిశాం వాణ్ణిచూడగానే ఆశ్చర్యమైంది నాకు మనిషి అతి

భార్యాభర్తలకి ఏదో విషయం మీద మాటా మాటా వచ్చిమాటల్లేకుండా పోయాయి భర్త రెండు రోజులు ఓపిక పట్టాడు మూడో రోజున రాజీ పడక తప్పలేదు 'అమ్మా! నువ్వు చెప్పిన దానికి ఒప్పుకుంటున్నాను' అన్నాడు

భార్య 'అదేం లాభం లేదు నా మనసు మళ్ళీ మార్చుకున్నాను' అంది

సన్నగా అయిపోయాడు బట్టతల కన్పిస్తోంది పెద్దవాడిలా అయిపోయాడు కాని వాగుడు మాత్రం తగ్గలేదు, మారలేదు

వాడి వాగుడు నాకు ఇష్టం వాడు ఏది మాట్లాడినా అసలు విషయం చుట్టూ వలయం అల్లి మాట్లాడతాడు నేను మాట్లాడవలసిన అవసరం వుండదు వాడి వలయంలో చిక్కుకోకుండానే, వాడి సంభాషణని నేను ఆనందించగలను

అందుచేత రంగయ్యని బలవంతం చేసి మా వూళ్ళో దింపేశాను

ఇంటికివచ్చి రంగయ్యకు గది చూపించి, లోపలికి వచ్చాను

గదిలో సరళ, మెడలో స్టెతస్కోప్‌తో కళ్ళుమూసుకొని సోఫాలో కూచునివుంది జుట్టు ముడి వేసుకొంది అది సాదా చీర

సరళ తల ఎత్తింది

"ఇలా వచ్చేవేం ?" అన్నాను

"అత్తయ్యకు వంట్లో బావుండ లేదు ఇంజక్షనిచ్చాను నిన్న నీకు బయలుదేరమని టెలిగ్రామ్ ఇచ్చాను అందలేదా ?" అంది

'లే'దంటూ అమ్మ గదిలోకి వెళ్ళాను నిద్రపోతోంది

"ఇప్పుడు డిస్టర్బ్ చేయకు ఇప్పుడే నిద్ర పట్టింది" అంది సరళ ఆ కంఠంలో ప్రొఫెషనల్ టచ్ వుంది అది నాకు చురుక్కుమని తగిలింది

గదిలోంచి వచ్చేసి "ఎన్నాళ్ళనుంచి జ్వరం ?" అన్నాను

"నాలుగు రోజులైంది రేపు నార్మల్‌కు వస్తుందిలే మళ్ళా సాయంత్రం వచ్చి ఇంజక్షనిస్తాను" అంటూ వెళ్ళిపోయింది సరళ

ఒక్కతే కారు డ్రైవ్ చేసుకుంటూ వెళ్ళిపోయింది సరళ

రంగయ్య స్నానంచేసి వచ్చాడు భోజనమయ్యాక కబుర్లు మొదలెట్టాడు

"సావిత్రి ఇప్పుడెక్కడుందో తెలుసా ?" అన్నాడు

"తెలీ" దన్నాను

"నెల్లూరులో లెక్చరర్"

అలా ఎంతోమంది పాతమిత్రుల్ని జ్ఞాపకంచేసి వాళ్ళ పుట్టుపూర్వోత్తరాలూ, ప్రస్తుత పరిస్థితీ అంతా చెబుతున్నాడు


ఆ చెప్పేటప్పుడు విషయమేదైనా వాడిలో ఉద్వేగంలేదు చాలా సాధారణంగా మాట్లాడుతున్నాడు మనకి తెలీని వ్యక్తుల్ని గురించి మాటాడుకుంటున్నట్లు

ఈ రంగయ్యకు ఇంతమంది విషయం ఎలా తెలుసో ?

"రామనాథం తెలుసుగా ?"

"జ్ఞాపకముంది కవిత్వమంటే ప్రాణం విడిచేవాడు" అన్నాను.

# గొలుసు లెక్క



ఈ బొమ్మలో మొత్తం అయిదు చిన్న గొలుసు లున్నాయి. ఒక్కొక్క గొలుసులో మూడేసి లింకులున్నాయి. ఒక లింకును విడదీయడానికి పది పైసలవుతుంది. మళ్ళీ అతకడానికి ఇరవై పైసలవుతుంది.

ఈ అయిదు చిన్న గొలుసులను కలిపి ఒకటే పెద్దగొలుసుగా ఎంత తక్కువ ఖర్చుతో అతక వచ్చునో కనుక్కోండి.

ఏదో విధంగా అతకడం కాదు. పైన చెప్పిన రేట్లను దృష్టిలో పెట్టుకుని వీలైనంత తక్కువ ఖర్చుతో పెద్దగొలుసు తయారు చెయ్యాలి. బాగా ఆలోచించండి. సరియైన జవాబుకోసం 96 వ పేజీ చూడండి.

---

"వాడా! క్రితం ఏడాది ఉరి పోసుకు చచ్చిపోయాడు."

"అయ్యో! పాపం. ఎందుకుట?"

"ఎందుకేమిటీ? వాడికేదో నిరాశగా వుందిట. అలా అని ఓ చీటీ వ్రాసి వుంచి ఆ పనికాస్త చేసేశాడు, చేతకాని వాజమ్మ."

"శివరామ్ ఏం చేస్తున్నాడు? బావున్నాడా?"

"వాడికేం? నిక్షేపంలా వున్నాడు."

"చదరంగం ఆడుతున్నాడా? ఆ రోజుల్లో రష్యన్లని మించిపోతాననే వాడు."

"వాడిప్పుడు చదరంగం ఆడటమా? ఇంకా నయం. వాడికిప్పుడు ప్రయివేట్సు చెప్పుకోడానికే టైమ్ చాలడం లేదు."

"మేష్టరీ చేస్తున్నాడా?" అన్నాను.

"బి. ఇడి. అయ్యాడుగా. ఐదుగురు పిల్లలు వాడికి — తెలుసా?"

నాకు మతిపోయింది. నాతో

పాటు చదువుకున్న వాడికి ఐదుగురు పిల్లలా ?

"అప్పుడే ఐదుగురు పిల్లలా ?" అన్నాను.

"ఏంరా వాడికి ముప్ఫై అయిదేళ్ళు నిండేడు "వేసెక్టమీ" చెయించుకున్నాడు నాకు మాత్రం నలుగురు మా ఆవిడ కింకో కుర్ర వెధవ కావాలనివున్నా, క్రితం కాన్పులో దానికి ఆపరేషన్ చేయించేశాను" అని నవ్వుతున్నాడు

"అయినా అంతకుంది పిల్ల లేవిట్రా ?– మనం ఇంకా చిన్న వాళ్ళం కదా"

"బావుందిరోయ్! ఇంకా ఎన్నాళ్ళు చిన్నవాళ్ళ మంటావ్ ? శివరామ్ పెద్దకూతురికి సంబంధాలు మాస్తున్నాడు రెండు, మూడేళ్ళల్లో వాడు తాత కూడా కావచ్చు"

నాకీసంగతి షరీ నమ్మశక్యం కాకుండా వుంది

"అలా చూడకు వాడి పెద్ద పిల్లకి పధ్నాలుగేళ్ళు మంచి సంబంధం కుదిరితే చేసేస్తాడుట నన్ను సంబంధమేదైనా చూడ మన్నాడు కూడానూ"

"ఏదైనా మీరంతా ఇంత ఊబిలో దిగబడిపోడం నాకు నచ్చ లేదురా" అన్నాను

"అబ్బాయ్! నే చెప్తున్నా విను పాతరోజులు పోయాయి ఆ సమయం దాటిపోయింది ఏదో ఇక ఇప్పటికైనా కాస్త కుదురుగా "సెటిల్" కావాలోయ్! ఎప్పటికైనా తప్పదుగా వాడు ఇల్లు కట్టాడు. పిల్ల పెళ్ళి చేయబోతున్నాడు"

"ఇల్లు కట్టాడా ?"

"మొన్న వైశాఖంలో గృహప్రవేశం కూడా అయిపోతే ? చిన్నదే అనుకో"

శివరామ్ సొంతంగా ఇల్లు కట్టాడని వినగానే నాకేదో కొత్త విషయం కంటిముందు మసగ్గా కదిలింది

రంగయ్య ఇంకా చెబుతున్నాడు "పెళ్ళి వేట్లు ఉన్నాయిగా డబ్బుసంపాదించాడులే నేనుకూడా సైట్" కొన్నాను వచ్చే ఏడు ఇల్లు కట్టేస్తా"

ఈసారి నా కళ్ళముందు మసక కరిగిపోయి విషయం అర్థమయి పోతోంది మిగిలిన సందిగ్ధత కాస్తా రంగయ్య ఆ సాయంత్రం వెళ్ళిపోతూ అన్నమాటలవల్ల పూర్తిగా చెరిగిపోయి అంతా కరతలామలకం అయిపోయింది

"ఒరేయ్ వెంకట్రావ్! వచ్చే ఏళ్ళే కాని వెనక్కి వెళ్ళేవికాదు గదా! అందరం ముప్ఫయిదాటి నల భయ్యోపడిలో పడినవాళ్ళమే ఎన్నాళ్ళుంటావ్ దాగుడుమూతలు ? ఈ జీవితానికి అర్థం, గమ్యం ఉన్నాయో, లేదో కాని – ఉన్నా మనకు తెలియనూ తెలియదు, కన




బడనూ కనబడవు. చదువుకొనే రోజుల్లోని కలలన్ని, ఎంతమధురమైన వైనా, కాలం గడిచినకొద్దీ, అవి కొన్ని కరిగిపోకా తప్పదు. మరికొన్ని రూపం మారుకోకా తప్పదు. అదిరూల్. ఆరోజుల్లో కలలు కనడం వంటికి, మనస్సుకీ ఎంత మంచిదో ఈనాడు కాస్త "సెటిల్" అవడం కూడా అంతే మంచిది.

నీకు మాత్రం? ... ముప్ఫయి మూడు వచ్చి వుంటుంది. లేక వెళ్ళిందా? అవుతా? ఇప్పటికైనా కాస్త ఏదైనా ఊతపట్టుకొని కలల్నీ, నిజాల్నీ కలగలిపి హాయిగా ఒతికేయ్"

రంగయ్య వెళ్ళిపోయాక అరగంట దాకా ఒక్కణ్ణీ కూచుండిపోయాను. వాడు చెప్పిన దాంట్లో "నీకూ ముప్ఫయి మూడు వ'చ్చ వుంటుంది" అన్న పచి నిజం నాకు ములులా గుచ్చుకుంటోంది. ఆ సంగతి నేనాడూ ఆలోచించలేదు. నేనింకా చిన్నవాణ్ణనే నా ఊహ.

అద్దంలో చూసుకున్నాను.

రంగు తగ్గలేదు. జుట్టు నెరవలేదు. కళ్ళల్లో మెరుపు తగ్గలేదు. కాని కనపడే నా రూపంతోపాటు కనబడని మనసులోని మార్పు ఆ అద్దంలో మొదటిసారిగా కనబడింది.

నా కళ్ళముందు ఏదో గొప్ప నిజం తెర తొలగించుకొని ఎదురు నిలిచినట్టయింది. కలలూ, ఆదర్శాలూ, ఆలోచనలూ ఆత్మగతం చేసుకుని కూడా స్థిరత్వం సంపాదించేందుకు వలసిన మూల సూత్రం నాకు గోచరించింది. నా మనసు నిండా తృప్తి చెందింది.

సాయంత్రం సరళ వచ్చింది. అమ్మకి ఇంజక్షనిచ్చి "వెళ్ళొస్తాను" అంది.

"నన్ను వంటరిగా చేశావ్?" అన్నాను.

నా నుండి అలాంటి మాట రావడం కొత్త. ఓ క్షణం ఆశ్చర్యపోయి, అది వెంటనే దాచేసుకొని "నీకు జబ్బు లేదుగా" అంది.

"జబ్బు లేదుగానీ, కాసేపు కూచుందూ."

"పేషెంట్సు నా కోసం ఎదురు చూస్తూ వుండరూ?"

"నన్నూ ఓ పేషెంటే అనుకోకూడదూ?"

"అయితే హాస్పిటల్‌కి వచ్చి, "క్యూ"లో నిలబడు" అంది నవ్వేస్తూ.

"పేషెంట్‌గా తప్ప నన్ను మామూలు మనిషిగా చూడలేవా?"

"నువ్వు నన్ను ఆ విధంగా చూడమన్నదెప్పుడు? అవకాశమే లేదుగా" అంది పెదాలు తడుపుకుంటూ.

ఆమె కంఠంలో జీర.

వెళ్ళిపోడానికి లేచింది.

ఆమె చేతులు పట్టుకొని అన్నాను. "నా మనసంతా దిగులు. పెద్దవాడినయిపోతున్నాను. వయసు మళ్ళిన తల్లి తప్ప నా కింకెవరూ లేరు. నీ దగ్గర చోటిచ్చి, నాకు కాస్త విశ్రాంతి ఇయ్యి."

ఆమె అప్రతిభురాలై చూసింది. కాని "ఇది నిజమా?" అన్న అనుమానం ఆ కళ్ళల్లోంచి పోలేదు.

"నన్ను నమ్ము సరూ. నాకు కావలసినదేమిటో నాకీనాడు తెలిసింది. నా జీవితం పరిభ్రమించే పరిధి చిన్నది. ఓ నలుగురు ఆత్మీయులైన స్నేహితులు, అందమైన సాయంకాలాలు, నచ్చిన కొద్ది పుస్తకాలు, ప్రశాంతంగా వుండే ఇల్లు, నా ఇల్లాలు — ఈ పరిధి చిన్నదే. కాని నా చూపుకు అవధి లేదు. లోకమంతా పరిభ్రమిస్తుంది. అన్నీ అవలోకిస్తుంది. పరిమితిలేని నా చూపుకూ, చిన్నదైన నా జీవిత పరిధికీ సరియైన వంతెన ఎలా కట్టాలో, సరియైన పునాదులమీద నిలచిన ఆ వంతెన మీద జీవితం ఎంత ఆనందదాయకమో నాకు తెలిసివచ్చింది.

నిన్ను నేను అర్థిస్తున్నాను, నన్ను నమ్ము."

ఆమె నా కన్నీళ్ళు తుడిచింది.

మరో పది నిమిషాల్లో ఆమె తన కారులో నన్ను పక్కన కూచుండబెట్టుకొని, కారు నడిపిస్తూ తీసుకువెళ్ళింది.

ఆమె భుజం మీద ఒరిగి, ఏ దిగులూ లేకుండా విశ్రమించాను.

* * *